## పార్టీ కన్వీనర్లకు ఐడి కార్డులు అందజేత

**విశాలాంధ్ర -గుడివాడ :** స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే కొడాల నాని స్వగృహంలో నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు కో-కన్వీనర్లకు ఐడి కార్డులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. అనంతరం వైసీపీ సోషల్ మీడియా అధికారిక పెజ్ అయినా జగనన్న కనెక్ట్స్ కంటెంట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా సోషల్ మీడియా టీం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సోషల్ మీడియా కృష్ణాజిల్లా కో కన్వీనర్ తోట రాజేష్, గుడివాడ నియోజకవర్గ కన్వీనర్ కర్రే చిన్ని, కో కన్వీనర్ రవి, పట్టణ వైసీపీ అధ్య క్షుడు గొర్ల శీను, వైసీపీ నాయకులు పాలేటి చంటి పాల్గొన్నారు.

## భార్యను దారుణంగా హత్య చేసిన భర్త

**విశాలాంధ్ర -గుడివాడ :** కుటుంబ వివాదాల నేపథ్యంలో భార్యను అతి కిరతంగా భర్త కత్తితో పొడిచి చంపిన ఘటన గుడివాడలోని ఎన్‌టీఆర్ కాలనీలో చోటుచేసుకుంది. ఆదివారం స్థానిక ఏరియా అసుపత్రిలో రామలక్ష్మి బంధువులు తెపిన వివరాల ప్రకారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీకి చెందిన రామలక్ష్మికి ఐదేళ్ల క్రితం భీమవరానికి చెందిన సూర్యనారయణతో వివాహం జరిగింది. భర్య, భర్తల మధ్య విభేదాలు రావడంతో 4యేళ్ల నుంచి కుమారుడితో తల్లిదండ్రుల వద్ద ఉంటున్న రామలక్ష్మిని ఆదివారం పెద్దల సమక్షంలో మాట్లాడుకుందా మని పిలిచినట్లు స్థానికులు తెలిపారు. సూర్యనారయణ ఇంటికి రాగానే రామలక్ష్మిపై కత్తితో విచక్షణారహితంగా పొడిచి, అడ్డుకోబోయిన రామలక్ష్మి తండ్రి వెంకన్నను గాయపరిచినట్లు తెలిపారు. స్థానికులు 108 వాహనం ద్వారా గుడివాడ ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తీసుకువచ్చే సమాయానికే రామలక్ష్మి మృతి చెందగా తండ్రికి వైద్యం అందిస్తున్నారు. భార్యను కత్తితో దాడి చేసిన సూర్యనారాయణ పరారీలో ఉన్నట్లు సమాచరం. 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంగన్వాడి సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు

**విశాలాంధ్ర-కూచిపూడి:** న్యాయమైన కోరికల సాధన కోసం కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెతో పాటు రిలే నిరాహార దీక్షలకు 13వ రోజైన ఆదివారం మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల మద్దతు తెలిపారు. ఆరువేల రూపాయలు ఆర్థిక సహకారం కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఆ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం మొండి పట్టుదల వీడి అంగన్వాడి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వీరి సమస్యలు పరిష్కరించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనటం సబబు కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి అంగన్వాడి సంఘాల నేతలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్యుఆప్టఓ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.వి. రామారావు, ఎస్‌టియు ప్రతినిధి ముసిబోయిన శ్రీనివాసరావు, ఏ.పీ.టి.ఎఫ్ నేతలు బందారు మాణిక్యాలరావు, లంకపల్లి శ్రీనివాసరావు, మొహమ్మద్ ఇంతియాజ్, ఎస్.ఎస్. నెహ్రూ, యు.టి.ఎఫ్. నేతలు పాల్గొని పాగోలు రమేష్ బాబు, కే శివ నాగరాజు పాల్గొన్నారు. ఉపాధ్యాయ నేతలకు మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కోశాధికారి సిహెచ్ గంగాభవాని, సి.ఐ.టి.యు. జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్లా కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి

**విశాలాంధ్ర ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో నాలుగవ అంతస్తు పై పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుడు పరంజ పైనుండి కిందపడి మృతి చెందిన సంఘటన గుంటుపల్లి కాజీపేట గ్రామంలో జరిగింది. రాయనపాడు గ్రామానికి చెందిన ఓరుగంటి రవికుమార్ (31) ప్లంబర్ గా పని చేస్తూ ఉంటాడు. గుంటుపల్లి కాజీపేటలో ఆంజనేయ అపార్ట్మెంట్లో పనిచేస్తుండగా ఆదివారం పరంజ విరిగిపోవటంతో నాలుగవ అంతస్తుపై నుండి కిందపడి మరణించడం జరిగింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు దియా ఎంపిక

**విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : ఎన్టీఆర్ జిల్లా:** గుణదలలోని అంబిటర్స్ వరల్డ్ స్కూల్ విద్యార్థిని మునగపాటి దియా సబ్ జూనియర్ ఫెన్సింగ్ జాతీయ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ దోప్పలపూడి వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం పాఠశాలలో దియాకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర ప్రసాద్ ఈడ్పుగంటి పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికైన దియా ను అభినందించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో తోపాటు సంస్కృతిక కార్యక్రమాలకు క్రీడలకు కూడా అత్యధిక ప్రాముఖ్యతనిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం వ్యాయామం ఆటలాడటం వలన చురుకుగాను ఆరోగ్యంగా ఉంటారని ప్రతి విద్యార్థి క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలోని విద్యా ర్థులకు ఉత్తమ శిక్షణ ఇస్తూ జాతీయ క్రీడాకారులుగా తీర్చి దిద్దుతున్న టువంటి వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులముడి ని ఎంతగానో అభినం దించారు.

**దస్తావేజులు పోయినవి**

ది:16-6-2016, 27-11-2015 సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిష్టరు కాబడిన దస్తావేజు. నెం **3738/2016** మరియు **7407/2015** మహంకాళి పూర్ణచంద్రరావు, కాంతారావు, జనార్ధన్ రావుకు సంక్రమించిన **266.2** చదరపు గజాలు, మరియు **242** చదరపు అడుగుల ఇంటి స్థలానికి సంబంధించిన దస్తావేజులు ది:18-12-2023న రిజిస్ట్రార్ ఆఫీసు వద్దకు సకళ్ళ కొరకు వచ్చు చుండగా మార్గ మధ్యలో పోయినవి. కావున ఎవరికైన దొరికినయెడల క్రింది నెంబర్‌కు తెలుపగలరు. సెల్ : **9849271526.**

# అంగన్‌వాడీల సమ్మె విరమణకు చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర - మైలవరం:** అంగన్‌వాడీలకు వేతనాల పెంపు , గ్రాట్యుటి, పెన్షన్ అమలు తదితర న్యాయమైన సమస్యల పరిస్కారము కోసం గత13 రోజుల అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పేర్స్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె విరమణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పేర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె లలిత డిమాండ్ చేశారు. డిసెంబర్ 12 నుంచి అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా మైలవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ వర్కర్స్ మూకుమ్మడిగా చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం సందర్శించి అంగన్‌వాడీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ దశాబ్దాల తరబడి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలలో పనిచేస్తున్న టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగాని, కార్మికులుగా గాని గుర్తించకుండా ప్రభుత్వ చట్టాలేమీ వర్తించకుండా స్కీము వర్కర్స్ అంటూ గ్రామాలపరిధిలో పాలనాపరమైన అన్ని పనులు అ నుంచి క్ష వరకు కట్టు బానిసలుగా చాకిరీలు చేయించుకుంటూ అరకొర జీతాలతో ఇబ్బందుల పాలు చేయటం దుర్మార్గం అని కోటేశ్వరరావు, లలిత తీవ్రంగా విమర్శించారు, గత13 రోజులుగా సమ్మె చేస్తున్నా సరైన చర్చలు జరుపక పోవటం పిలిచి గంటల తరబడి వెయిటింగ్‌లో ఉంచి అంగన్‌వాడీ యూనియన్ నాయకులను అవమానకరంగా చూడడం ప్రజా పాలనకు విరుద్ధం అన్నారు. అధికార పార్టీలైన వైసీపీ ,బీజీపీ పార్టీలు మినహా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు , కార్మిక సంఘాలు ఏకోన్ముఖంగా సమ్మెకు ప్రత్యక్షంగా మద్దతు తెలియ జేస్తున్నా పాలకులకు చీమకుట్టినట్లుగా కూడా లేకపోవటం అసలు ఇవి ప్రజా ప్రభుత్వాలేనా అని ప్రజలకు సందేహాలు కలుగుతుందన్నారు. ప్రజలు తిరుగు బాటును చవిచూడకముందే అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుద్ది రమేష్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గాకొటేశ్వరావులు , అంగన్ వాడీల సమ్మెకు పూర్తిగా సంఘీభావాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. సమ్మె శిబిరాన్ని నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు చాట్ల సుధాకర్, మహేష్‌లు ప్రసంగించారు.

# వామపక్షాలు ఐక్యం కావాల్సిన అవసరం ఉంది : నార్ల

**విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడం కొరకు వామపక్షాలు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కప్పలదొడ్డిలో అరుణ చేనేత కార్మిక సంఘంలో పేరిశెట్టి ఉమాకాంతం అధ్యక్షతన జరిగిన కమ్యూనిస్టు పార్టీ విస్తృత కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ విలువలు లేని రాజకీయాలు నడుస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టుపెట్టి నిరుద్యోగులను పెంచుతుందని అన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి టీ. తాతయ్య మాట్లాడుతూ ప్రజా సంఘాల నిర్మాణం ఏర్పరచడం ద్వారా పోరాటాలు చేస్తూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలన్నారు. డిసెంబర్ 26న 99 వ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ శాఖలోనూ పతాకావిష్కరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేయండి

### సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపు

**విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్):** భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని విజయవాడ సీపీఐ నగర సమితి కార్యదర్శి జి కోటేశ్వరరావు, పిలుపునిచ్చారు. ఆదివారం దాసరి భవన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు సహాయ కార్యదర్శిలు నక్క వీరభద్రరావు, లంకా దుర్గారావులు పాల్గొనగా కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర సుదీర్ఘమైందని, 1925లో స్థాపించి, దోపిడీ ముక్తిని కలిగించేందుకు ఉద్యమానికి ఆద్యం పోసిందన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ పాత్ర పోషించిందని తెలిపారు. భూమికోసం, విముక్తి కోసం, పేదరిక నిర్మూలన కోసం సాగిన భూ పోరాటంలో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సీపీఐకు ఉందని కొనియాడారు. పార్లమెంటు శాసనసభల్లో హిట్లర్ లా నియంత పరిపాలన సాగుతుందని, ప్రతిపక్ష పార్టీలకు ప్రజా సమస్యలపై గొంతు విప్పి మాట్లాడే హక్కు లేదన్నారు. ఈమధ్య పార్లమెంట్ హాలులో టియర్ గ్యాస్ లీక్ చేసిన వారి నిగ్గు తేల్చండని ప్రశ్నించినందుకు 146 మంది సభ్యులను సస్పెండ్ చేయటం దుర్మార్గమన్నారు. ఇదే పద్ధతిలో శాసనసభలోను ప్రజా సమస్యలపై చర్చించే పరిస్థితి లేదని తెలిపారు. చట్టసభలో కమ్యూనిస్టులు లేని లోటు స్పష్టంగా కనబడుతుందన్నారు. ఈ నేపథ్యం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నియంత పరిపాలనను సాగనంపేందుకు, చట్టసభలలో సీపీఐ వాణిని వినిపించేందుకు ప్రజలంతా కలసి రావాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ సాయంత్రం 4 గంటలకు పాతబస్తీ కలరా హాస్పిటల్ వద్దనుండి ప్రదర్శన తో కోమలా విలాస్ వద్ద 5 గంటలకు జరిగే బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర నాయకులు పాల్గొని, ప్రసంగిస్తారని తెలిపారు. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, పార్టీ శ్రేణులంతా 99 వ వార్షికోత్సవ బహిరంగ సభలో పాల్గొని, జయప్రదం చేసి, పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు.

# నిబద్ధతగల నాయకుడు దాసిన

**విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్):** సీపీఐ 51 డివిజన్ కార్యదర్శి దాసిన నారాయణరావు సంస్మరణ సభ సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన బ్రాహ్మణ వీధిలో నారాయణ రావు ఇంటి వద్ద జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభ లో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, మాట్లాడుతూ పేద ప్రజలు నివసించే పాతబస్తీలో ప్రజా సమస్యలపై స్పందించే నాయకులు నారాయణరావు అన్నారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. కమ్యూనిస్టు నాయకులు తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచంద్రరాజుల స్ఫూర్తితో పార్టీలో చేరి పార్టీ నిర్వహించిన అనేక పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు అని గుర్తు చేశారు. నారాయణరావుకి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మాజీ మంత్రి, శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మహాదేవ్ అప్పాజీ, ఉమ్మడి వెంకటేశ్వరరావు(చంటి) కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ముందుగా నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు, డివి. రమణబాబు, కొట్టు రమణారావు, ఓర్సు భారతి స్థానిక పార్టీ నాయకులు సింగరాజు సాంబశివరావు, ఆకుల యేసు, సాసుపల్లి శ్రీనివాసరావు తదితరులు నారాయణరావుకి శ్రద్ధాంజలి ఘటించారు.

## అంగన్వాడీల కొవ్వొత్తుల ప్రదర్శన

**విశాలాంధ్ర - చల్లపల్లి :** అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చల్లపల్లిలో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. చల్లపల్లి ప్రధాన సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు మద్దతు పలికారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చల్లపల్లి ప్రాజెక్టు అధ్యక్షురాలు సిహెచ్.గంగాభవానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరరావు, మహమ్మద్ కరీముల్లా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు , కాంగ్రెస్ పార్టీ నేతలు మీర్ రిజ్వాన్, జగ్గారపు బాబూరావు, రైతుసంఘం కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, పరుచూరి జనార్ధన్, దాసి సీతారామరాజు, సిహెచ్.సుధీర్, కైతేపల్లి దాస్, ఉప్పల సాంబశివరావు, కొండేటి భాస్కరరావు, చోడాబత్తిన ఆదినారాయణ పాలసంఘీభావం తెలిపారు.

**విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్:** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ తీరుకు నిరసనగా విస్సన్నపేటలో ఆదివారం అంగన్‌వాడీ కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా పాల్గొన్న పలువురు నేతలు మాట్లాడుతూ, సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి, దౌర్జన్యపూరితంగా వ్యవహరించటం దారుణమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వి.నాగరాజు, ఆకుల శ్రీనివాసరావు, టీడీపీ మహిళావిభాగం నాయకులు నాదెళ్ల నాగమణి, సాంబారు నాగలక్ష్మి, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.నాగరాజు, డి.రత్నమాచారి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి ఏఐటీయూసీ : ఫిలిప్

**విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం :** కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై పోరాటంలో ఏఐటియుసి ముందుంటుందని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు లింగం ఫిలిప్ అన్నారు. ఆదివారం కృష్ణ జిల్లా సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అయిన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 71వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీపీఐ ఏఐటీయూసీ, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ పతాకాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి అనుబంధ సంస్థ అయిన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగులకు కార్మికులకు 71 సంవత్సరాలుగా అండగా ఉంటూ వారి ప్రతి హక్కును సాధించడంలో అలుపెరగని పోరాటం చేసిందన్నారు. రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కోన అప్పారావు మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాటి నుంచి నేటి వరకు నిస్వార్థంతో ఉద్యోగులు కార్మికుల పక్షాన పనిచేస్తుందని, ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఆశాలత కంటి వైద్య నిపుణులు భాను ప్రకాష్, యూనియన్ లీగల్ అడ్వైజర్ రాజేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు సభ్యులు అంజనీ కుమార్ రెడ్డి, ఏసు పాదం, ఇతర ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు

**విశాలాంధ్ర-విజయవాడ :** రోటరీ శ్రీదుర్గ విజయవాడ కుందా హాస్పటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ఆదివారం 24న కుందా హాస్పటల్స్‌నందు జరిగింది. దీనిలో ఉచితంగా బీపి, షుగర్ మరియు ఎముకల సాంద్రత పరీక్షలు జరిగాయి. సుమారు 80మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి సూచనలు ఇవ్వటం జరిగింది. దీనిలో డాక్టర్లు కుందా శ్రీధర్, డా॥ శాంతి ప్రియ, డా॥ అనీల పసుమపర్తి, డా॥ గూడిపాటి ప్రదీప్, డా॥ శ్వేత, డా॥ లిఖిత పూనూరు మరియు రోటరీ ప్రెసిడెంట్ విక్రమ్‌రెడ్డి, సెక్రటరీ నాగేశ్వర్, అసిస్టెంట్ గవర్నర్ రవీంద్ర, రవిశంకర్, రఘురామ్, పవన్‌కుమార్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి ఇతర సభ్యులు పాల్గొనటం జరిగింది.

## కమ్యూనిస్టు ఉద్యమానికి కార్యకర్తలే పునాది

**విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్):** సీపీఐ 50వ డివిజన్ అరుణా కాన్వెంట్‌లో జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమానికి కార్యకర్తలే పునాదన్నారు. నూతనంగా డివిజన్ కమిటీలకు వచ్చిన పార్టీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ మిగతా సభ్యులంతా సభ్యత్వం రెన్యువల్సు పూర్తి చేయించుకోవాలని అన్నారు. నిరంతరం నివాస ప్రాంతాలలో సమస్యలపై అధ్యయనం చేస్తూ, వచ్చిన సమస్యలు పరిష్కార దిశగా సభ్యులంతా కృషి చేయాలని తెలిపారు. 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26 సాయంత్రం 4 గంటలకు కలరా హాస్పటల్ వద్ద నుండి ప్రదర్శనతో కోమల విలాస్ వద్ద బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని, సభ్యులంతా ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పోలాపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ జనరల్ బాడీ లో నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, కార్యవర్గ సభ్యులు తాడి పైడయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి పిట్టా అప్పారావు, స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి జోగి క్రిస్మస్ శుభాకాంక్షలు

**విశాలాంధ్ర- పెడన:** విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమమూర్తి ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా పెడన నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు మంత్రి జోగి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు

## అంగన్వాడీ వర్కర్స్ సమ్మె

**విశాలాంధ్ర- నందిగామ:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె 13వ రోజు కొనసాగుతుంది ఈ సమ్మెకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నందిగామ చందర్లపాడు మండల శాఖ వారు సంఘీభావం తెలియజేయడం జరిగింది ఈ సంఘీభావం తెలియజేయటానికి బుద్దిగోలు రమణయ్య జంగాల గంగరాజు నందిగామ మండలం ఈటీఎఫ్ అధ్యక్షులు బెనర్జీ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకులు సరళ, సుజాత, వెంకట్రావమ్మ, మహాలక్ష్మి, వేణు, కాత్యాయని తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ, దయను పంచాలి

**విశాలాంధ్ర, మచిలీపట్నం :** క్రిస్మస్ అంటే కేవలం బహుమతులు అందుకోవడమే కాదని, అవతలి వారికి కొంతైనా ప్రేమను దయను పంచి ఇవ్వడంలో ఆనందం అమితంగా ఉంటుందని దీనినే ' ది స్పిరిట్ ఆఫ్ గివింగ్ ' అంటారని జిల్లా కలెక్టర్ సతీమణి పి. సుజాతా రాజాబాబు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం వారు స్థానిక ఫోర్టు రోడ్డులో గల జిల్లా స్త్రీ , శిశు సంక్షేమ శాఖకు చెందిన బాల సదనంలో సెమి క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులతో కొద్దిసేపు సమయాన్ని సంతోషంగా గడిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు చిన్ననాటి నుంచే దాతృత్వం దయ ప్రాముఖ్యతను తెలియచేయాలని స్త్రీ , శిశు సంక్షేమ శాఖ బాల సదనం సిబ్బందికి తెలిపారు. క్రీస్తు సూచించిన శాంతి, కరుణ, ప్రేమ మార్గాలను అనుసరించడం ద్వారా ఉన్నతంగా జీవించగలమని కలెక్టర్ సతీమణి పి. సుజాతా రాజాబాబు అన్నారు. అనంతరం వారు చిన్నారుల మధ్య కేకుని కట్ చేసి స్వయంగా పిల్లలకు తినిపించారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు వారు చెప్పారు.

# చర్చిలు ముస్తాబు

**విశాలాంధ్ర- అవనిగడ్డ :** క్రిస్మస్‌కి దివిసీమ వ్యాప్తంగా చర్చిలను సర్వం సిద్ధం చేశారు. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్చిలను ఆ యా చర్చిల పాస్టర్లు సర్వం సిద్ధం చేశారు. దీంతో చర్చిలతో పాటు పలు గృహాల వద్ద స్టార్‌లను సుందరంగా అలంకరించి రంగు రంగు విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీలు, పశువుల పాకలు ఏర్పాటు చేశారు.